# నెల్లూరు ఆలయాలు

1. శ్రీ తల్పగిరి రంగనాయక స్వామి ఆలయం

    1. నెల్లూరులో ముఖ్య ఆలయం
    2. స్వామి శయన భంగిమలో దర్శనమిస్తారు. స్వయం వ్యక్త మూర్తి
    3. చాలా పురాతన ఆలయం. పెన్నా నది ఒడ్డున ఉంటుంది.
    4. ప్రాంగణంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం ఉన్నది.
2. శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం, మూల పేట
    1. పాత శివాలయంగా ప్రసిద్ధి. ఆలయం వెనుక శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజ స్వామి ఆలయం ఉంటుంది.
    2. 1400 ల సంవత్సరాల పురాతన ఆలయం.
    3. ఆలయం వెలుపల పెద్ద గణేష్ విగ్రహం ఉంటుంది.
    4. ఆలయమంతటా వర్ణమయ విగ్రహాలు నెలకొల్పారు.
    5. తమిళంలో ఉసిరిని నెల్లి అంటారు. ఉసిరి చెట్టు క్రింద వెలసిన స్వామి ఉన్న ఊరుగా నెల్లూరు ఉద్భవించినది అంటారు.
    6. తిక్కన సోమయాజి స్వామిని ప్రార్ధించిన తరువాత మహాభారత రచన ప్రారంభించారు.
3. శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం, మూలపేట
    1. పురాతన ఆలయం. పై శివాలయం పక్కనే ఉంటుంది.
    2. చక్కని ఆలయం.
4. శ్రీ కామాక్షీ తాయి ఆలయం, జొన్నవాడ
    1. 15 కిలోమీటర్ల దూరం నెల్లూరుకి
    2. 1150 వ సంవత్సరంలో పల్లవ రాజుల నిర్మాణం.
    3. కశ్యప మహర్షి ఆదిదంపతుల అనుగ్రహం కొరకు యాగం చేశారట.
    4. స్కాందపురాణం లో ఆలయ ప్రస్థాపన ఉన్నది. జగద్గురు ఆది శంకరులు శ్రీచక్రం ప్రతిష్టించారు.
5. శ్రీ లక్ష్మీ నారసింహ ఆలయం, నరసింహ కొండ
    1. కామాక్షీ తాయి ఆలయానికి దగ్గరలోనే ఉంటుంది.
    2. కశ్యప మహర్షి యాగ గుండం నుండి వెలువడిన జ్యోతి గుహలోనికి వెళ్లి స్వామివారి రూపం ధరించినట్లుగా తెలుస్తోంది. స్వయం వ్యక్త.
    3. ద్రోణాచార్య పుత్రుడు అశ్వద్ధామ చేసిన పాపం పోగొట్టుకోడానికి ఇక్కడ తపస్సు చేసాడట.
    4. స్కాందపురాణంలో ఈ క్షేత్ర ప్రస్థాపన ఉన్నది.
    5. చాలా, పల్లవ, విజయనగర రాజులు అనేక కానుకలు ఇచ్చారు.
6. ఇరుకళల పరమేశ్వరి ఆలయం,
    1. నెల్లూరు (విక్రమసింహపురి) గ్రామ దేవత.
    2. క్రీస్తు పూర్వం నుండి పూజలందుకొంటున్నట్లుగా తెలుస్తోంది.
    3. ప్రస్తుత ఆలయాన్ని కాకతీయ ప్రతాప రుద్రుని సేనానులు కట్టించారు.
    4. విజయనగర రాజుల పాలనలో ఇక్కడ పెద్ద సంత జరిగేదట. ఆలయ నిర్వహణకు కావలసిన పైకాన్ని ప్రత్యేక సుంకం ద్వారా సేకరించేవారట.
    5. తెలుగు శాసనాలు కనపడతాయి.
7. శ్రీ జ్వాలాముఖీ అమ్మవారి ఆలయం, వరిగొండ

1. నాలుగు శతాబ్దాల క్రిందటి ఆలయం.
2. చక్కని ప్రశాంత వాతావరణం.
3. కుంకుమ రుచి చూడాలి. ఆ రుచి మన మానసిక పరిస్థితిని తెలుపుతుంది.

8. శ్రీ గోగులమూడి వెంకయ్య స్వామి ఆశ్రమం
1. అవధూత శ్రీ వెంకయ్య స్వామి సమాధి.

9. మైపాడు బీచ్
1. చక్కని సముద్రతీరం. సాయంకాలం గడపడానికి బాగుంటుంది.
2. దారిలో ఇందుకూరు పేటలో శ్రీ ధ్యానాంజనేయ స్వామి మరియు శ్రీ షిర్డి సాయి ఆలయాలు చూడదగ్గవి. చక్కగా ఉంటాయి.

10. శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి ఆలయం, సుళ్ళూరి పేట
1. గొప్ప మహిమ తల్లిగా స్థానిక ప్రజలు భావిస్తారు.
2. కొన్ని వందల సంవత్సరాలుగా పూజలు అందుకొంటున్నారు.
3. ఆలయానికి తలుపులు ఉండవు. తలుపులకి తెచ్చిన యందు చెక్కల నుండి మొలిచిన మొక్క నేడు పెద్ద వృక్షము గా మారింది.
4. ఏడు సంవత్సరాల కొకసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. సుళ్ళు ఉత్సవం గొప్పగా ఉంటుంది.

11. శ్రీ అలఘు మల్లహరి ఆలయం, మన్నారు పోలూరు
1. ఇక్కడే శ్రీ కృష్ణుడు జాంబవంతునితో పోరాడినది అంటారు. ఓడిన జాంబవంతుడు తన కుమార్తె జాంబవతిని వాసుదేవునికి వివాహం జరిపినది ఇక్కడే !
2. శ్రీ సత్యభామ జాంబవతీ సమేత శ్రీ కృష్ణ స్వామి వెలసిన ఆలయం ఇదొక్కటే !
3. గరుత్మంతుని దవడ వాచీ ఉంటుంది. చూడవచ్చును.
4. సుగ్రీవ, జాంబవంతా, జటాయువుల విగ్రహాలు ఉంటాయి. అరుదైన విషయం.
5. మూలవిరాట్టు చతుర్భుజాలతో ఉండటం మరో విశేషం.
6. సూళ్లూరుపేటకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.